

# ప్రకృతితో ఏకత్వం కలిగి ఉండండి

పూజ్య చారీజీ మహారాజ్

98 వ జన్మదిన వార్షికోత్సవ సందర్భంగా

ప్రియతమ దాజీ

సందేశం

జూలై 24 2025, కాన్హా శాంతి వనం



# ప్రకృతితో ఏకత్వం కలిగి ఉండండి

ప్రియ మిత్రులారా,

## ఎదగడం అంటే విడిచిపెట్టేయడం

మనం ఒక బీజాన్ని చూసినప్పుడు సత్యం కనిపిస్తుంది. బీజంలో ఒక చెట్టుకు కావలసినవన్నీ ఉంటాయి – వేళ్ళు, కాండం, కొమ్మలు, ఆకులు, పువ్వులు అన్నీ. కానీ అది, యథార్థంగా ఉన్నదునట్లుగా వ్యక్తం అవ్వాలంటే బీజం బద్దలవ్వాలి. అప్పటి వరకూ కాపాడుతూ ఉన్న పెంకును విడిచిపెట్టేయాలి. విడిచి పెడితేనే జీవం చిగురిస్తుంది.

ఇదీ ప్రకృతి నుండి మనం నేర్చుకోవలసిన మొదటి పాఠం: ఎదగాలంటే విడిచిపెట్టేయాలి.

తల్లి వృక్షానికి ఈ జ్ఞానం ఉంది. శిశిర ఋతువు వచ్చినప్పుడు తన ఆకులు పట్టుకు కూర్చోదు. ఎంతోఅందంగా రాలనిస్తూ కొత్త చిగురుకు వసతి కల్పిస్తుంది. మరీ బిగువుగా పట్టుకుని ఉండటం అనేది జీవితం ముందుకు సాగనీయకుండా చేస్తుందన్న అంశం, మనం తరచూ మరచిపోతాం గాని, ఆ జ్ఞానం, ఆ వృక్షానికి ఉంటుంది.

తల్లి హృదయానికిది బాగా తెలుసు. తొమ్మిది మాసాలు రెండు గుండెలు ఒక్కటిగా కొట్టుకుంటాయి. తల్లి, తన జీవంలో భాగమైనదాన్ని విడిచిపెట్టేస్తుంది; ఆమెకు ప్రేమ లేక

కాదు, ఆ శిశువును అత్యధికంగా ప్రేమిస్తుంది గనుక. ఒకటిగా ఉన్నది, ఇప్పుడు రెండు అయ్యాయి; రెండూ విడివిడిగా ఇప్పుడు ఎప్పటికీ ప్రేమించగలిగే శక్తిని కలిగి ఉన్నాయి.

## ప్రేమ చక్రం

ఈ అనంత చక్రంలో మూడు సరళమైన సత్యాలున్నాయి:

1. ఎడగడమూ అంటే విడిచి పెట్టేయడం
2. ప్రేమ తనను తాను ఎదుగుదల ద్వారానే వ్యక్తం చేసుకుంటుంది
3. ప్రేమించడం అంటే నియంత్రణ నుండి విముక్తి చేయడం

శ్వాస ప్రక్రియలో లాగానే  ఒకదానికొకటి దారి తీస్తుంది: ఉచ్ఛ్వాస, నిశ్వాస తరువాత మరలా  ఉచ్ఛ్వాస వచ్చినట్లే జీవితం కూడా ముందుకు సాగుతూ ఉంటుంది.

మనం ఏదైనా సృష్టించినప్పుడు, మనం ప్రేమను వ్యక్తం చేస్తున్నాం – అది ఒక పాట కావచ్చు, ఒక చిత్రం కావచ్చు లేక ఒక బాంధవ్యం కావచ్చు. తనను తాను వ్యక్తం చేసుకోవాలన్న, పంచుకోవాలి అన్న  ప్రేమ యొక్క అవసరమే, యేదైనా సృష్టించాలన్న ప్రేరణను కలిగిస్తుంది. ప్రేమ అనేక రకాలుగా అభివ్యక్తం అవడం జరిగింది; చివరికి బిగ్ బ్యాంగ్ అనే ప్రథమ విస్ఫోటనం ద్వారా కూడా జరిగింది ప్రేమ యొక్క అభివ్యక్తీకరణే.

విషయాలని ఎదిగేలా చేసేది ప్రేమే. "ప్రపంచాన్ని నడిపే యంత్రం ప్రేమ" అని అంటూండేవారు చారీజీ.



మనం ఏదైనా సృష్టించినప్పుడు, మనం ప్రేమను వ్యక్తం చేస్తున్నాం – అది ఒక పాట కావచ్చు, ఒక చిత్రం కావచ్చు లేక ఒక బాంధవ్యం కావచ్చు. తనను తాను వ్యక్తం చేసుకోవాలన్న, పంచుకోవాలి అన్న  ప్రేమ యొక్క అవసరమే, యేదైనా సృష్టించాలన్న ప్రేరణను కలిగిస్తుంది.

## వైరుధ్యం

ఇక్కడే ఒక పెద్ద వైరుధ్యం ఉంది. ఎవరినైనా నిజంగా ప్రేమించాలంటే వాళ్ళని విడిచిపెట్టేయాలి. మొదట్లో ఇది అసాధ్యంగా కనిపిస్తుంది. ప్రేమించడం, విడిచిపెట్టేయడం రెండూ ఒక్కసారే ఎలా జరుగుతాయి?

కానీ ఒక్కసారి దీని గురించి ఆలోచించండి: ఒక గులాబీ మొగ్గను కాపాడే పొరలు గనుక విచ్చుకోకపోతే అది వికసించగలదా? సీతాకోకచిలుక తాను అల్లుకున్న గూడులో నుండి ఆ దారాలను వదుల్చుకొని బయటకు రాగలదా? కొన్ని ప్రమాణాలకు కట్టుబడి ఉంటూ హృదయాలు కలవాలంటే, అలా కలవగలవా?

నిజమైన ప్రేమలో ఆపేక్షలుండవు, కోరికలుండవు, బంధాలుండవు. స్వేచ్ఛగా ఉండేది ప్రేమ. నిజమైన నిర్మమకారం అంటే సంబంధం లేనట్లు ఉండటం కాదు; అది ఎంత శక్తివంతమైన ప్రేమ అంటే, వ్యక్తిని స్వంతం చేసుకోవడానికి బదులుగా, సంపూర్ణ స్వేచ్ఛనిస్తుంది.

మనం తరచూ ప్రేమని, వ్యామోహాన్ని కలిపేస్తూ ఉంటాం. నిజానికి వ్యామోహం అనేది ప్రేమపై ముసుగుల్లాంటివి; అవి భయపెడతాయి. బోనులో పెట్టి, దాన్ని జాగ్రత్త అంటుంది. ఆధారపడేలా చేసి దాన్ని భక్తి అంటుంది.

మొక్కకి ఎక్కువ తెలుసు. అందులోని పరిమళాన్ని గాలి ఎటో దూరంగా తీసుకుపోతుందని మొక్కకి తెలుసు. దానికి కాసిన పండు చివరికి రాలిపోతుందని దానికి తెలుసు. అయినా మొక్క తిరగబడి పోరాడదు. మొక్క మరింత పెద్దదవుతూనే ఉంటుంది. ఎదగడం, స్వేచ్ఛనివ్వడం, మరింతగా జీవాన్ని పెంపొందనివ్వడం, మొక్క యొక్క సహజ స్వభావం.

## మనిషిగా ఉండటంలో సవాలు

మనం మనుషులం, స్వంతంగా మన ఎంపికలు మనం చేసుకుంటూ మనలను మనం ఎరుక కలిగి ఉంటాం. అయితే మన అహం మాత్రం “నేను”, “నాది” అంటూ విషయాలను అంటిపెట్టుకొని ఉండేలా చేసి, ఆవిధంగా మనలను మనం

నిర్వచించుకునేలా చేస్తుంది. సరైన విశ్వాసం లేకపోవడం వల్ల కూడా, భవిష్యత్తు భద్రత కోసం కూడబెట్టుకుంటూ ఉంటాం.

మనం ధ్యానించినప్పుడు ఈ బంధాలు విడిపోతాయి; మన ఆలోచనలను గురించిన, మన భావాలను గురించిన ఎరుక ఎక్కువవుతుంది. యేది సత్యం, యేది అసత్యం, యేది శాశ్వతం, యేది అశాశ్వతం అన్న విచక్షణ కలుగుతుంది. అల్పమైన స్వయాన్ని దాటి ఆనంతత్వంలోకి చూడటం ప్రారంభిస్తాం.

ఈ మార్పు తనకు తానుగా స్వయంగానే ప్రేమతో కూడిన చర్య అవుతుంది.

## లాలాజీ జీవితం నుండి

వ్యామోహం లేని ప్రేమకు మన ఆదిగురువులైన లాలాజీయే శ్రేష్ఠమైన ఉదాహరణగా ఉండేవారు. ఉదాహరణకు, వారి కుమార్తె మరణ వార్త విని, సత్సంగంలో నిశ్శబ్దంగా అలా కూర్చొని ఉండగా వారి కళ్ళల్లో నుండి నీరు కారడం ప్రారంభించింది.

ఒక సాధుపురుషుడు, "మహాత్ముడు కన్నీరు పెట్టడం ఏమిటి?" అని అడుగుతాడు. ఎందుకు కన్నీరు పెట్టుకున్నారంటే ఆయన ఇతరుల గురించి ఆలోచిస్తారు గనుక.

లాలాజీ కొంత సేపు నిశ్శబ్దంగా కూర్చుంటారు. ఆ తరువాత కొంత సేపటికి, ఆయన కొన్ని ఎండుటాకులు తీసుకుని నలుపుతారు. అవి శబ్దం చేస్తాయి. అప్పుడాయన, "ప్రాణం లేని ఆకులు కూడా, నలిపితే యేదొక శబ్దం చేస్తున్నప్పుడు, మరి నేను నిజంగా ప్రాణం ఉన్న మనిషిని కదా. కలిసి ఉన్న భాగాలు విడిపోయినప్పుడు శబ్దం రావడం సహజమే గదా" అని అన్నారట.

"జనం సహజంగానే ప్రేమను, జాగ్రత్తను, మమకారాన్ని అనుభూతి చెందుతూ ఉంటారు; వాళ్ళు స్వేచ్ఛగా ఉన్నా లేకున్నా" అంటూ లాలాజీ కొనసాగిస్తూ అన్నారు. మనం మానవత్వం గల జీవి నుండి దయగల జీవిగా, అక్కడి నుండి దివ్యత్వం గల జీవిగా పరిణమిస్తున్నాం. మనం వికాసం చెందుతున్న కొద్దీ సృష్టిలోని యదార్థ సత్యాలతో విడిపోవడం గాకుండగా, ఒక్కటైపోతూ ఉంటాం.

ఇదే ప్రేమతో కూడిన నిర్మమకారం: విడిచి పెట్టేస్తూనే, నిగూఢంగా అనుభూతి చెందడం.



మనం మానవత్వం గల జీవి నుండి దయగల జీవిగా, అక్కడి నుండి దివ్యత్వం గల జీవిగా పరిణమిస్తున్నాం. మనం వికాసం చెందుతున్న కొద్దీ సృష్టిలోని యదార్థ సత్యాలతో విడిపోవడం గాకుండగా, ఒక్కటైపోతూ ఉంటాం.

## తప్పుడు మార్గం

ప్రేమ లేకుండగా తటస్థంగా ఉండటం గురించి మనం జాగ్రత్తపడాలి. అది మరీ చలనం లేనిది, దూరం పెంచేది; దీనికి ఎటువంటి ఆధ్యాత్మిక విలువా లేదు. ఇదెలా ఉంటుందంటే, 'నేను బ్రహ్మచారినే గాని నాకెవరూ దగ్గరగా ఉండటానికి లేదు' అన్నట్లుంటుంది. ఈ రకమైన దూరం ఉద్వేగపరమైన అశక్తతను సూచిస్తుంది; వివేకాన్ని కాదు.

సంపూర్ణ తటస్థ భావం సాధ్యమవ్వాలంటే, ప్రేమ ఎంతో పటిష్టంగా ఉండాలి. యేమి నష్టపోయినా, యేది పొందినా పట్టించుకోకుండా ఉన్నప్పుడే, అది సాధ్యం. ఉద్వేగపరంగా ఆధారపడకుండా సంపూర్ణంగా పాల్గొనగలగడం జరుగుతుంది. దీని వల్ల మమకారం లేని సామీప్యత, బంధాలకి లోనుగాకుండా సంబంధం కలిగి ఉండటం సాధ్యపడుతుంది.

ఈ ప్రేమపూరితమైన దూరాన్ని అందిపుచ్చుకోవడం ఎలా? నా వద్ద ఒక్కటే సమాధానం ఉంది: అవగాహన, అభ్యాసం.

చిన్నగా ప్రారంభించండి. యేదైనా ఒక విలువైన వస్తువు చేతిలో ఉంచుకోండి: ఒక విలువైన నగ గాని ఒక విలువైన చిత్రం గాని. దాని పట్ల మీరు కృతజ్ఞులుగా ఉండండి. దాన్ని కోల్పోతామేమోనన్న భయం యేమైనా ఉందేమో గమనించండి. ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పట్టును కాస్త విడవండి. పిడికిళ్ళలో పట్టుకునే బదులు తెరచిన చేతులతో పట్టుకోండి. తద్వారా విలువను తెలుసుకోవడానికి, స్వంతం చేసుకోడానికి గల వ్యత్యాసాన్ని గుర్తించండి.

ఇక సంబంధాల విషయానికొద్దాం. మీరు ఎవరినైనా భయంతో గాని, అవసరం వల్ల గాని, యేదో అపేక్షించి గాని గట్టిగా పట్టుకున్నప్పుడు మీ దృష్టి పెట్టండి. ఇతరుల స్వేచ్ఛను గౌరవించండి. దూరంగా లాగేయడం గాని, దూరంగా పరుగెత్తడం గాని చేయకండి. బేషరతుగా ప్రేమించండి. స్వేచ్ఛ, యే విధంగా బలహీనం గాకుండగా, నిజమైన సంబంధాలను ఏర్పరస్తుందో గమనించండి.

చివరికి దీన్ని మీ మీదే ప్రయోగించండి. మీ గురించిన గుర్తింపులను గాని, కథనాలను గాని, చివరికి మీ గాయాలను కూడా మీరే విధంగా గట్టిగా పట్టుకొని ఉన్నారో గమనించండి. మీ గురించిన పాత కథనాలను ఎప్పటికప్పుడు విడిచిపెట్టేయడం అలవరచుకోండి. మీకు ఉపయోగం లేని వాటిని విడిచి పెట్టేది మిమ్మల్ని మీరు ద్వేషిస్తున్నారని కాదు, మిమ్మల్ని మీరు ప్రేమిస్తున్నారు కాబట్టి.

## ప్రకృతి యొక్క దయ నుండి మనకొక పాఠం

ఒక నది ఒడ్డున తగినంత సేపు నిలబడగలిగితే, అది సర్వం నేర్పిస్తుంది. నీరు కదలికను చూడండి. అది స్పృశించిన రాళ్ళ మధ్యలో నిలబడిపోవడం గాని, అది నీరు అందించే తీరాలలో నిలబడిపోవడం గాని జరగదు. ప్రతీ క్షణం నది ఇస్తూనే ఉంటుంది, అయినా నది అలాగే ఉంటుంది. తనను తాను నిరంతరమూ ఇచ్చుకుంటూ రావడం ద్వారా తన నివాసమైన మహాసముద్రాన్ని కనుగొంటుంది.

కానీ ప్రకృతి నేర్పించే పాఠాలు ఇంకా నిగూఢంగా ఉంటాయి. దీని గురించి కాస్త ఆలోచించండి: నారింజ చెట్టు తాను ఇస్తున్న నారింజ పండ్లకు బదులుగా నారింజ రసం ఇమ్మని అడగదు. మామిడి చెట్టు మూల్యం చెల్లించమని ఎప్పుడూ మామిడి రసం కోరదు. ఇటువంటి వృక్షాలు మామూలు వస్తువులని కూడా తియ్యతియ్యటి కానుకలుగా మార్చేస్తాయి. అవి తినేది కేవలం సేంద్రియ వ్యర్థాలు, త్రాగేది నీరు, వినియోగించుకునేది సూర్యరశ్మి మాత్రమే.

ఆవు తను ఇచ్చే పాలకు బదులుగా యేమీ కోరదు. గడ్డి తింటుంది, మరింత గడ్డి తప్ప మరేమీ తినదు! కానీ మనలో కొందరం ఆవును మొత్తంగా తినేస్తాం; మన కడుపులను

శ్మశానాలుగా మార్చుకుంటూ. నిస్స్వార్థంగా మనకు సేవనందించే వాటికి మనం చేస్తున్నది ఇది!

ఇందులో నుండి మనం ఏమి గ్రహించవచ్చు? మనం అన్నీ శ్రేష్ఠమైనవి తింటున్నా కూడా మనం ఇస్తున్నదేమిటి? ఈ ప్రశ్న నా సహచరులనెందరినో ఎన్నో సార్లు కాస్త ఆగి, ఆలోచించేలా చేసింది.

ఈ మూడు అవసరాలను తీర్చేది కేవలం ఒక దివ్య పరంపర యొక్క ప్రేమ వల్లే సాధ్యం అని ఎప్పుడూ అనిపిస్తూ ఉండేది నాకు: ఎదగడం, ప్రేమించగలగడం, సేచ్ఛనివ్వడం. యేమీ అడగకుండా ఉండటం, సర్వం పంచడం ద్వారా ప్రకృతి ప్రేమపై ఆధారపడి ఉంది. ప్రేమతో కూడిన నిర్మమకారం యొక్క అత్యున్నత స్వరూపం ఇదే.

ప్రేమతో కూడిన నిర్మమకారం గురించి ప్రకృతి ఇచ్చే మౌన సందేశం ఇది; ఇదెంత మౌలికమైనదంటే, దీన్ని సాధారణంగా పట్టించుకోరు.

మేఘాలు నీరు ప్రోగు చేసుకుంటాయి, వర్షం ద్వారా బరువెక్కుతాయి, ఆ తరువాత నీటిని మొత్తాన్ని విడుదల చేస్తాయి. అప్పుడు మేఘాలు చిన్నవవుతాయా? అవ్వవు. బరువు తగ్గుతాయి అంతే, ఆకాశంలో అలాగే కదులుతూ కొనసాగుతూ ఉంటాయి. వర్షం నీరు నదులుగా మారి, విత్తనాలకు ఆహారమై, మళ్ళీ ఆవిరిగా పైకెళ్ళి మరలా మేఘాలుగా తయారవుతూ ఉంటాయి.



ఈ మూడు అవసరాలను తీర్చేది కేవలం ఒక దివ్య పరంపర యొక్క ప్రేమ వల్లే సాధ్యం అని ఎప్పుడూ అనిపిస్తూ ఉండేది నాకు: ఎదగడం, ప్రేమించగలగడం, సేచ్ఛనివ్వడం. యేమీ అడగకుండా ఉండటం, సర్వం పంచడం ద్వారా ప్రకృతి ప్రేమపై ఆధారపడి ఉంది. ప్రేమతో కూడిన నిర్మమకారం యొక్క అత్యున్నత స్వరూపం ఇదే.

ఇది మీ శ్వాస నేర్పిస్తుంది. శ్వాస బయటకు వదిలినప్పుడు యేదో విడిచిపెడుతున్నాం; శ్వాస లోపలికి తీసుకుంటున్నప్పుడు, యేదో లోపలికి గ్రహించడం జరుగుతోంది. శ్వాసను శాశ్వతంగా ఆపే ప్రయత్నం చేస్తే జీవితమే ఇబ్బంది పడుతుంది. మనసు అప్పుడప్పుడు మరచిపోయే వాటిని, శరీరం గుర్తుంచుకుంటుంది: పట్టుకొని ఉండటం, విడిచి పెట్టడం అనేవి జీవిత గమనం యొక్క రెండు మౌలిక ప్రక్రియలు.

## నాల్గవ నియమం: ప్రకృతి మార్గం సరళమైనది

"ప్రకృతితో ఒక్కటిగా ఉండేలా మీ జీవితాన్ని సరళంగా మలచుకోండి." – బాబూజీ.

ఈ సూత్రాన్ని జీవితంలో పాటించగలిగితే, వికాసం చెందడానికి అతివేగవంతమైన మార్గం అవుతుంది.

ప్రకృతి అంతా కూడా సరళత్వాన్ని గురించే. సృష్టికి పూర్వం ఉన్న పరతత్త్వంలో నిక్షిప్తమై ఉండేది ప్రకృతి. కానీ ఇంకా పూర్తిగా వికసించలేదు. ప్రకృతి యొక్క స్వీయ జీవశక్తి ఇదే. కార్యకలాపాలన్నీ ప్రారంభించేది ఇక్కడే, ఈ స్థానంలోనే. ఇదే యదార్థమైన మూలం. కేవలం జటిల తత్త్వాలన్నిటినీ తొలగించుకోవడం ద్వారా మాత్రమే సరళత్వాన్ని సాధించుకోగలిగే ఏకైక మార్గం.

మనమే ఈ సరళమైన విషయాన్ని మరింత జటిలంగా చేసుకున్నాం. మనమే ప్రకృతి ప్రవాహానికి విరుద్ధంగా, అడ్డుపడేలా, మన ఆలోచనల వలలను, కోరికల వలలను, చేతల వలలను సృష్టించుకున్నాం. ఒకళ్ళు చల్లటి గాలిలో తిరగమంటారు; మరొకరు జలుబు చేస్తుంది, జాగ్రత్త అంటారు; ఒకళ్ళు డబ్బు సంపాదనలో పడమంటారు; మరొకరు మరో మార్గాన్ని అనుసరించమంటారు. మనలను మనం పరస్పర విరుద్ధ ప్రవృత్తుల సమూహంగా తయారు చేసేసుకున్నాం అంటారు బాబూజీ.

నారింజ చెట్టు ఇటువంటి సమస్యలను ఎదుర్కోవలసిన పని లేదు. ఎందుకంటే అది పండు ఇవ్వాలా అక్కర్లేదా అని ఆలోచించదు. ఆవు పాలను ఉత్పత్తి చేయాలా అక్కర్లేదా అని ఆలోచించదు. అవి సరిగ్గా ప్రకృతి ఉన్నట్లే పరిపూర్ణ సరళత్వ స్థితిలో ఉంటాయి గనుక.

మనం స్వయంగా నిర్మించుకున్న ఈ వలలను నాశనం చేసుకుని, మనలో "నిద్రాణమై ఉన్న ప్రకృతి యొక్క ఈ పరమతత్త్వాన్ని" తిరిగి స్వంతం చేసుకోవలసిన అవసరం ఉంది. మనం ప్రకృతిని అనుసరించాలనుకుంటే, ఎడతెగకుండా మన చేతలను శుద్ధీకరించుకోవలసి ఉంటుంది, అనవసరమైన పనులను తొలగించుకోవలసి ఉంటుంది. పరిశుద్ధ స్థితిని సాధించడానికి మనం సృష్టించుకున్న వలల సమూహాన్ని నాశనం చేసుకోవాలి.

ఇదే ప్రేమతో కూడిన నిర్మమకారం క్రియారూపం దాల్చడం అంటే. దీనర్థం, మరింత అధికంగా ఆధ్యాత్మిక అభ్యాసాలు చేయడం కాదు; అనవసరమైనవన్నీ తొలగించేసుకోవడం. శిశిర ఋతువులో చెట్లు ఎండుటాకులను ఎలా రాలనిస్తాయో, అదే విధంగా మనం నిర్మించుకున్న వలలన్నిటినీ విడిచిపెట్టేయగలగాలి. ప్రకృతితో సమశృతి కలిగి ఉండే సరళ జీవన విధానానికి మనం తిరిగి వచ్చేయాలి. మనం కల్పించుకున్న ఈ అన్ని "అవసరాలు" అనే అంశాన్ని ఒకసారి పునరాలోచన చేసుకోవాలి.



మనం ప్రకృతిని అనుసరించాలనుకుంటే, ఎడతెగకుండా మన చేతలను శుద్ధీకరించుకోవలసి ఉంటుంది, అనవసరమైన పనులను తొలగించుకోవలసి ఉంటుంది. పరిశుద్ధ స్థితిని సాధించడానికి మనం సృష్టించుకున్న వలల సమూహాన్ని నాశనం చేసుకోవాలి.

## పరమ సత్యం

అసలు సమస్య ఇక్కడే ఉంది. నారింజ చెట్టు, మట్టిని, నీటిని, సూర్యరశ్మిని యేమీ అడగకుండా తియ్యదనంగా మారుస్తున్నది. ఆవు గడ్డి తిని, తనను తాను ఆహారంగా మార్చుకుంటున్నది, తిరిగి యేమీ ఆశించకుండా. ఇలా యేమీ ఆలోచించకుండా ఇవ్వడమే ఆ దివ్యశ్రేణి పని అంటే.

అన్నీ శ్రేష్ఠమైనవి తినే మనం ఈ మౌలిక సిద్ధాంతాన్ని సాధారణంగా మరచిపోతూ ఉంటాం. నారింజలో తియ్యదనాన్ని, ఆవు ఇచ్చే పాలని, భూమి ఇచ్చే సమృద్ధిని తీసుకుంటున్నాం, కానీ తిరిగి మనం యేమిస్తున్నాం? ఈ ప్రశ్న మనలో అల్పమైన అనుభూతిని కలుగజేయాలి, మన జీవితం యొక్క అసలు ప్రయోజనాన్ని గుర్తు చేయాలి.

అసలు పెద్ద సమస్య దానంతటఅదే తొలగిపోతుంది: మనం విడిచిపెట్టేయగలిగినప్పుడు, చాలా అధికంగా పొందడం జరుగుతుంది. ఎంత ఎక్కువ స్వేచ్ఛనిస్తే, అంత పటిష్ఠమైన సంబంధాలు ఏర్పడతాయి. విడిచి పెట్టేస్తే ఎదగ గలుగుతాం.

ఇక్కడ ఏ ప్రణాళికా లేదు, ఏ మాయా లేదు. ప్రేమ ఈ విధంగా పని చేస్తుంది; దివ్య శ్రేణి అలా పని చేస్తుంది. ప్రేమ అనేది మూసుకుని ఉన్న వ్యవస్థ కాదు; బాహాటంగా ప్రవహించే ప్రవాహం. ఇది నీరులా, గాలిలా, కాంతిలా కదులుతూ ఉంటుంది; నిరంతరం మారుతూ, ఎప్పుడూ తిరిగి వస్తూ ఉంటుంది.

ఈ దివ్యశ్రేణిని మనం అనుసరిస్తున్నప్పుడు, తిరిగి యేమీ ఆశించకుండా ఇస్తూపోతూ ఉన్నప్పుడు, ప్రేమతో కూడిన నిర్మమకారం అనేది మనం చేస్తున్నది కాదని, మనమే స్వయంగా ఆ విధంగా అయ్యామని తెలుసుకోగలుగుతాం.

## స్వీకరణ

చివరిగా, మనం ప్రేమతో కూడిన తటస్థ భావనను అభ్యాసం చెయ్యం; మనం దానిని ఇప్పటికే చేస్తున్నామని స్వీకరిస్తున్నాం. మనం ఒకరి నుండి ఒకరు విడిపోడానికి ప్రయత్నించే జీవులం కాదు. జీవితం నూతన రూపాల్లోకి నిరంతరం మారుతూ ఉంటుంది; నిరంతరం విడిచి పెట్టడం, నిరంతరం తనను తాను ప్రేమించడం చేస్తూ ఉంది.

మీరు తీసుకుంటున్న ప్రతీ శ్వాసతోనూ ఉంటూ సృష్టి మిమ్మల్ని ప్రేమిస్తూ ఉంది. ఒక పసివాడిని గాని, ఒక కలను గాని, ఒక క్షణాన్ని గాని మీరు విడిచిపెట్టగలిగినప్పుడు జీవన స్రవంతితో శృతిలో ఉంటారు.

నదికి తెలుసు సముద్రంలోకి తిరిగి వెళ్లిపోతుందని. మబ్బుకు తెలుసు వర్షిస్తుందని, ఎండిపోతుందని, మళ్ళీ తిరిగి మబ్బుగా ఏర్పడుతుందని. విత్తనానికి అందులో నుండి బయటకు వచ్చి ఎదగాలని తెలుసు. మనకు కూడా గుండె లోలోతుల్లో ఎక్కడో తెలుసు – ప్రేమ అంటే విడిచి పెట్టేయడమని, అలాగే ప్రేమతో విడిచి పెట్టేయడం అంటే ప్రేమగా మారిపోవడమేనని మనకు కూడా తెలుసు.

సరళత్వంలో ఇటువంటి స్థాయికి చేరుకున్నప్పుడు, “గత సంస్కారాలన్నీ తొలగిపోయిన తరువాత ఉండే స్థితితో సమానంగా ఇంద్రియాలన్నీ లయమైపోవడం ఏర్పడుతుంది.” అప్పుడు మాత్రమే మనలను మనం దివ్యత్వానికి శృతిలో ఉంటున్నామని, సరళమైన, ప్రేమపూరితమైన, ప్రకృతి యొక్క ఇచ్చే గుణంతో పరిపూర్ణ సామరస్యంగా జీవిస్తున్నట్లు అనుకోగలుగుతాం.



ప్రేమ అనేది మూసుకుని ఉన్న వ్యవస్థ కాదు; బాహాటంగా ప్రవహించే ప్రవాహం. ఇది నీరులా, గాలిలా, కాంతిలా కదులుతూ ఉంటుంది; నిరంతరం మారుతూ, ఎప్పుడూ తిరిగి వస్తూ ఉంటుంది.

## ఆహ్వానం

ఈ మాటలను మరీ గంభీరంగా తీసుకోకండి. వాటి పని వాటిని చేయనివ్వండి; ఆ తరువాత వాటిని పోనివ్వండి. ఇవన్నీ గుర్తుంచుకునే విషయాలు కాదు; ప్రవాహంలోకి రావడానికి ఆహ్వానాలు మాత్రమే.

విడిచి పెట్టడానికి భయపడినట్లయితే, విడిచి పెట్టడం అనేది ఒక నూతన జీవనాన్ని తీసుకువస్తుందని గుర్తుంచుకోండి; నష్టం కాదు. ప్రతీ సంధ్యా సమయం కూడా అంతాలు, నూతన ప్రారంభాలకు దారి తీస్తాయని తెలుపుతున్నది. విడిచి పెట్టేయడం వల్ల అందుకోవడానికి కొత్త చోటు ఏర్పడుతోందని మన ప్రతీ శ్వాస తెలియజేస్తోంది.

తెరిచిన బాహువులతో ప్రేమించండి. ఇది ఆధ్యాత్మికమని, లేక హాస్యంగా ఉంటుందని కాదు; ప్రేమ కేవలం ఈ విధంగానే పని చేస్తుంది కాబట్టి. పిడికిలి కొన్ని వస్తువులను పట్టుకుంటుందంతే. తెరచిన హస్తాల్లోనే సృష్టి మొత్తం ఉండేది. ఒక నది నేర్పించేది, ఒక మేఘం నేర్పించేది, ప్రతీ తల్లి హృదయానికి తెలిసిందేమిటంటే, ప్రేమించడం అంటే విడిచిపెట్టేయడం; మరి విడిచి పెట్టేయడం ద్వారానే మనం తపిస్తున్న ప్రేమగా మారగలిగేది.

ఇదే పాఠం. తేలిక. చేయగలిగినది. ఎప్పటికీ.

ప్రేమతోనూ, గౌరవంతోనూ,
కమలేష్

కాన్హా శాంతి వనంలో, జూలై 24, 2025
పూజ్య చారీజీ మహారాజ్
98 వ జయంత్యుత్సవాల సందర్భంగా

heartfulness
purity weaves destiny

